

# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY NEWS PAPER



## ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం

గురువారం, జులై 18, 2024 పేజీలు : 4 వెల : రూ.3


### రాష్ట్ర మంత్రి పొంగులేటి ఇలాఖాలో...

# ‘ఎర్రగడ్డ’ @అక్రమాల అడ్డా...!




**మంత్రి పొంగులేటి ఇలాఖాలో**

**కార్యదర్శి కనుసనల్లో అక్రమాలు**

**లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం**

**వేటు పడకుండా బదిలీలో**

**తప్పించుకునే ప్రయత్నం**

**మొద్దు నిద్రలో ఉన్నతాధికారులు..!**

**తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు**

ఖమ్మంజిల్లానుంచి ఒక్కరినంటే ఒక్క ఎమ్మెల్యేని అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపథం చేసి నిరూపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం, ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుతుంది. పంచా యతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో కటిక పేదనుంచి, సంపన్నుని వరకు వారివారి స్థాయిలలో ప్రభుత్వంనుంచి లబ్ధి చేకూరితుం దనేది నానుడి. మరి అలాంటి సంకల్పంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎర్రగడ్డ పంచాయతీ కార్యదర్శిలాంటి అధి కారులతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాల్సిన పంచాయితీ కార్యదర్శి అక్రమాలకు ఆజ్యం పోసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెరవేయాల్సింది పోయి పక్కదారి పట్టింది. ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాల్సింది పోయి దుర్వినియోగం చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎర్రగడ్డ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై, కార్యదర్శి తీరుపై ‘తెలంగాణకెరటం’ ప్రత్యేక కథనం..

**వివరాలు 2లో..**

# డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు : సీపీ



**ఖమ్మంబ్యూరో, జులై17 (తెలంగాణకెరటం) :** పోలీస్ కమిషనర్ ఖమ్మం కమిష నరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ చట్టం –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 నుండి 05:00 వరకు కమి షనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.

# పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన



తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దిన పత్రిక
TELUGU DAILY NEWS PAPER
గురువారం, జులై 18, 2024

### మంత్రి పొంగులేటి ఇలాఖాలో

# 'ఎర్రగడ్డ' @ అక్రమాల అడ్డా...!

ఖమ్మంజిల్లానుంచి ఒక్కరినంటే ఒక్క ఎమ్మెల్యేని అసెంబ్లీ గేటు తాకనివ్వనని శపథం చేసి నిరూపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం, ఎర్రగడ్డ గ్రామపంచాయతీలో అవినీతి రాజ్యమేలుతుంది. పంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు విస్మయానికి గురిచేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో కటిక పేదనుంచి, సంపన్నుని వరకు వారివారి స్థాయిలలో ప్రభుత్వంనుంచి లబ్ధి చేకూరితుందనేది నానుడి. మరి అలాంటి సంకల్పంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎర్రగడ్డ పంచాయతీ కార్యదర్శిలాంటి అధికారులతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుందనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాల్సిన పంచాయితీ కార్యదర్శి అక్రమాలకు ఆజ్యం పోసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెరవేయాల్సింది పోయి పక్కదారి పట్టింది. ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాల్సింది పోయి దుర్వినియోగం చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎర్రగడ్డ పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై, కార్యదర్శి తీరుపై 'తెలంగాణ కెరటం' ప్రత్యేక కథనం..




**మంత్రి పొంగులేటి ఇలాఖాలో**
**కార్యదర్శి కనుసనల్లో అక్రమాలు**
**లక్షల రూపాయల**
**ప్రజాధనం దుర్వినియోగం**
**వేటు పడకుండా**
**బదిలీలో తప్పించుకునే ప్రయత్నం**
**మొద్దు నిద్రలో ఉన్నతాధికారులు..!**
**తక్షణమే చర్యలు**
**తీసుకోవాలంటున్న గ్రామస్తులు..**

**పాలేరు, జూలై 17 (తెలంగాణకెరటం) :** గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాల్సిన పంచాయితీ కార్యదర్శి అక్రమాలకు ఆజ్యం పోసింది.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చెరవేయాల్సింది పోయి పక్కదారి పట్టింది.ప్రజాధనాన్ని సద్వినియోగం చేయాల్సింది పోయి దుర్వినియోగం చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామపంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శి చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగినిగా ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాల్సిన కార్యదర్శి అందుకు భిన్నంగా వ్యవహరించి ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తుంది. దీనికి తోడు, లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా సృష్టించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కార్యదర్శి అక్రమాల పరంపర..!

కనీస కోరం లేకుండానే గ్రామసభలను నిర్వహించడం, గ్రామసభకు రాని వారి సంతకాలను ఫోర్జరీ చేయించడం,అసంబద్ధంగా తీర్మానాలను రాయడం,వీధి దీపాలు,బ్లీచింగ్ పౌడర్,ట్రాక్టర్ డీజిల్,బోర్ మోటార్ మరమ్మత్తుల్లో పెద్ద ఎత్తున గోల్ మాల్ చేసి నిధులు కాజేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ లేని సమయంలో గ్రామ పంచాయితిలో పని చేసే మల్టీ పర్పస్ వర్కర్లు వారి కుటుంబ సభ్యులతో ఉపాధి హామీ పథకంలో పని చేయకుండానే చేసినట్లుగా మస్టర్ వేయించింది.తదుపరి పలు దఫాలుగా వారి ఖాతాల్లో జమ అయిన వేల రూపాయలను బలవంతంగా మిని బ్యాంకు ద్వారా తీయించి తీసుకోవడం.


## ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు

సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారిస్తుంటే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పంచాయితీ కార్యదర్శి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచింది. ప్రభుత్వం లక్షల రూపాయలను వెచ్చించి నర్సరీల ద్వారా మొక్కల పెంపకం చేపట్టిన విషయం తెలిసిందే.ఈ నర్సరీలలో గతేడాదితో పాటుగా అంతకు ముందు ఉన్న సంవత్సరం పెంచిన సుమారుగా ఇరవై వేల మొక్కలలో పది వేలకు పైగా మొక్కలను బ్రతికుండగానే గోపాలపురం డంపింగ్ యార్డు సమీపంలోని స్మశాన వాటిక దగర్లోని పాత బావిలో పోసి చంపివేసింది. వీటిలో పెద్ద పెద్ద అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు కూడా ఉండడం గమనార్హం.

## చర్యల పై అధికారుల మౌనం

ఎర్రగడ్డ గ్రామంలో జరిగిన అక్రమాల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన మండల అధికారులు మౌనం పాటించడం వెనుక ఉన్న మతలబు ఏమిటో తెలియాల్సి ఉంది.కాగా బదిలి ద్వారా వేటు పడకుండా తప్పించుకునే ప్రయత్నంలో పంచాయితీ కార్యదర్శి ఉన్నట్లు సమాచారం.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పందించి కార్యదర్శి అక్రమాల పై విచారణ కై ప్రత్యేక అధికారులను నియమించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, దుర్వినియోగం చేసిన నిధులను రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు : సీపీ



**ఖమ్మంబ్యూరో, జులై17 (తెలంగాణ కెరటం) :** పోలీస్ కమిషనర్ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ చట్టం –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని 6 పరీక్ష కేంద్రాలలో జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 నుండి 05:00 వరకు కమిషనరేట్ పరిధిలో నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షాలు అమలలో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు..

**ఖమ్మంబ్యూరో/కూసుమంచి, జూలై 17 :** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అమ్మాపాలెం గ్రామంలో, కూసుమంచి మండలకేంద్రంలో ఏడాది మొహారం పండుగ గత 11 రోజులుగా అమ్మపాలెం మొహారం కమిటీ సభ్యుల ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మొహారం పండుగ సందర్భంగా కులమతాలకతీతంగా పీరీలను ఆస్వాదించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో పీరీలని ఊరేగింపు చేసి భక్తులకు పూజలను అందజేశారు.

ఈ మొహారంలో లాల్ సాహెబ్ పీరికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో మొహారం పండుగను ఆనందోత్సాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహారం కమిటీ సభ్యులుషేక్ రంజాన్, షేక్ హుస్సేన్, షేక్ జానీ, షేక్ లాల్ సైదులు, షేక్ మదర్, షేక్ బాబు సాహెబ్, ముస్లిం పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.









## ఎర్రుపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో మేకల రమేష్



**ఎర్రుపాలెం, జులై17 (తెలంగాణకెరటం) :** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మేకల రమేష్, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు ప్రధాన అనుచరుడుగా ఉంటూ, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గెలుపు కోసం రాంబాబు తో పాటు కృషిచేశారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కోటా రాంబాబు తో పాటు ఖమ్మం జిల్లా ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పాటుపడ్డారు. అన్ని పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, ముందుకు వెళుతున్న మేకల రమేష్ కు యూత్ కాంగ్రెస్ పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ లో చర్చమొదలైంది. పెద్దలు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోటా రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మేకల రమేష్ పేరును పరిశీలించవలసిందిగా అభిమానులు కోరుకుంటున్నారు.

## పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

**నేలకొండపల్లి/కూసుమంచి/ఖమ్మం రూరల్, జులై17 (తెలంగాణకెరటం) :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెండ్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, జొన్నలగడ్డ రవి,హాఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం

**ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలి**
**నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి**
**అటాచ్మెంట్ కాదు జైలుకు తరలించాలి**
**ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి**





**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 17 (తెలంగాణ కెరటం):** ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని, ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని, నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని, అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారి పై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి, ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు భద్రు నాయక్, నాయకులు దేవల్ల నాగేశ్వరరావు, పగిడిపల్లి నాగేశ్వరరావు, భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల బదిలీని నిలిపివేస్తూ స్టే



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జులై17 (తెలంగాణ కెరటం):** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో పనిచేస్తున్న అర్చకుల బదిలీని నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆలయ అర్చకులను బదిలీ చేసేందుకు దేవాదాయ శాఖను విడుదల చేశారు. దీంతో భద్రాద్రి ఆలయ అర్చకుల బదిలీని నిలిపివేస్తూ న్యాయస్థానం ఇచ్చింది.

## పాల్వంచలో గంజాయి స్మగ్లర్ల అరెస్ట్



**భద్రాచలం, జులై17 (తెలంగాణ కెరటం):** చత్తీస్‌గడ్ రాష్ట్రం కుంట ఉత్తరప్రదేశ్‌కు కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.15 లక్షల విలువైన సుమారుగా 75 కేజీల నిషేధిత గంజాయిని బుధవారం పాల్వంచలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కారును సీజ్ చేసి పాల్వంచ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## పాల్వంచ విద్యార్థుల ప్రతిభ



**పాల్వంచ టౌన్, జులై17 (తెలంగాణ కెరటం):** ఇటీవల విశాఖపట్నంలోని కళాభారతి ఆడిటోరి నిర్వహించిన జాతీయ స్థాయి నాట్యరవళి డాన్స్ పోటీలలో పాల్వంచకు చెందిన 9 మంది విద్యార్థులు ప్రతిభ చాటారు. పలు విభాగాల్లో విద్యార్థులు ధాత్రి శ్రీ, మాన్విత, సంకీర్తన, చంద్ర యోషిత, కార్తీక, శ్రీ మీనాక్షి, యశశ్విత, సహారిక, నీరజలు ప్రథమ, ద్వితీయ, తృతీయ, జ్యూరీ, చైర్మన్, కన్సోలేషన్, బహుమతులు సాధించారు. ఈ మేరకు బుధవారం టీచర్ రమాదేవిరామ్ విద్యార్థులను అభినందించారు.

# డీఎస్సీ పరీక్ష కేంద్రం వద్ద

# సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

**డిఎస్పీ రెహమాన్**



**కొత్తగూడెం ప్రతినిధి, జులై17 (తెలంగాణ కెరటం):** కొత్తగూడెం జిల్లా పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే DSC పరీక్షల నేపథ్యంలో అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల వద్ద సెక్షన్ 163 BNSS చట్టం –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తెలిపారు. జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం మరియు 2:00 PM నుండి 05:00 PM వరకు జరగనున్న డిఎస్సి పరీక్ష సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డిఎస్పీ తెలియజేసారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.